గచ్చుమీద గవ్వలు విసిరినట్టు ఫకాలున నవ్వు "అబ్బ..ఉండండీ, ఎవరైనా చూస్తారూ...మీకే చెప్పేది..వదలమంటూంటే..అవతల మనుషులు''

పోచుకోలు కబుర్లు చెప్పుకుంటూ నెమ్మదిగా నడుస్తున్న ముగ్గురూ నిటారుగా అయ్యారు. కళ్లు చిట్లించుకు చూశారు. చెవులు రిక్కించి విన్నారు.

గుడ్డి వెన్నెల్లో నెమ్మదిగా వస్తోంది రిక్షా రాజహంసలా.

"నక్కగాదు, కుక్క తోక తొక్కానిందాక. నాదే ఈ అదృష్టం..'' చొంగకార్చుకుంటూ పలికాడు కబీరు.

"ఏడిశారు. నేనుగదూ రమ్మంది స్టేషన్ వైపు. సినిమా వదిలి పెట్టే వేళైంది అటు పోదాం అన్నారు మీరు..'' కాలుస్తున్న బీడీ విసిరికొట్టాడు వరహాలు.

"మీరెప్పుడూ ఇంతే నామాటసలు వినరు...''గారాలు పోతోంది ఆమె. ఆ స్వరంలో ఎంత మత్తు.

ఆనందంతో వళ్ళు తెలియకుండాపోయింది మొహం చూడాలన్న ఆతురతతో విసురుగా టాపు వెనక్కి నెట్టాడు కబీరు.

తలెత్తి చూసిందామె. పాకు తగినట్టయి వెనక్కి అడుగేశాడు అప్రయత్నంగా.

ఆత్రంగా కబీరు ప్రక్క కొచ్చి నిలబడ్డ కనకరాజు తెరిచిన నోరు ముయ్యడం మరచిపోయి గుడ్లప్పగించి చూశాడు.

కళ్లకి చెయ్యడ్డం పెట్టుకుని చూస్తూ "ఎవర్రా బాబీ? ఇక్కడాపించావేమిట్రా'' అడిగింది తెల్లచీర ముసుగు సవరించుకుంటూ బామ్మగారు.



# రిక్షాలో సుందరి

-జె.సరస్వతి

అనుమానం లేదు. అందులోంచే ఆ మాటలు. మనుషుల మొహాలు కనబడ్డం లేదు. టాపు బాగా క్రిందికి ఉంది. ఎవరందులో?

బూట్లు, పేంటు మోకాళ్లవరకూ కనబడుతోంది. ప్రక్కగా వెన్నెలని వెక్కిరిస్తూ తెల్లనిచీర పాదాల మీద జీరాడుతోంది. చల్లగాలికి హొయలు పోతూ ఎగిరిపడుతోంది మధ్యమధ్య.

చాటంతయ్యాయి ముగ్గురి మొహాలు. ఈమధ్యనే చూసిన సినిమాలోని రేప్ సీను కళ్లముందు నిలిచింది.

హుషారుగా ఈలవేశాడు కనకరాజు. "నక్కని తొక్కొచ్చాంరా.. పదండి త్వరగా!'' అన్నాడు నడక వేగం పెంచుతూ.

ముగ్గురికీ. చకచకా నడిచి రిక్షాని సమీపించారు.

"కొత్త జంటేమో!''

"మెయిల్ దిగినట్టున్నారు ఇప్పుడే''

ఊరికి స్టేషన్‌కి మధ్య కొంత దూరం నిర్మానుష్యంగా ఉంది. చుట్టు ప్రక్కల ఎక్కడా ఇల్లంటూ ఉండదు. చలికాలం. రాత్రి పదిదాటింది. నర సంచారం లేదు ఎక్కడా.

చుట్టూ ఒకసారి చూసి "ఏయ్! ఆపు..'' రిక్షా హ్యాండిల్ పట్టుకుని ఆపాడు వరహాలు.

కరుగ్గా ఉందతటి తడి గొంతు.

బెదిరిపోయిన ముసలి రిక్షావాడు బిగిసిపోయాడు సీటు మీదే. ముందుగా తనే ఆ సుందరి

"వెళ్లండీ... వెళ్లమంటుంటే... మీకే చెప్పేది..'' యువకుడి వళ్ళో ఉన్న ట్రాన్సిస్టరులోంచి ఆమెగారు కులుకుతోంది. వెళ్లండీ అని పలకడంలోనే ఉండండీ అని అర్థం వచ్చేలా.

"ఏంటి? ఏంకావాలి?'' బుర్రమీసాల యువకుడు ఎర్రటి కళ్లతో తీక్షణంగా చూస్తూ అడిగాడు.

"ఏం....ఏంలేదు...'' నసిగారు ముగ్గురూ.

"పోనియ్యవోయ్'' అన్న కసురుతో రిక్షావాడిలో చైతన్యం వచ్చింది.

రివ్వున వెళ్తున్న రిక్షాలోంచి కిలకిలనవ్వు "కుదిరిందా తిక్క... నేను చెబితే విన్నారా?''

★